పత్రికాప్రకటన కాకినాడ ఆగష్టు 08, 2019.

ఏజెన్సీలోని పోలవరం ప్రాజెక్టు పరిధిలోగల దేవిపట్నం, పూడిపల్లి, కె.వీరవరం, దామనపల్లి, కేతనపల్లి, కొత్తగూడెం గ్రామాలకు పునరావాస కాలనీల నిర్మాణంనకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పనులు చేపట్టాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి డిప్యూటీ కలక్టర్లకు ఆదేశించారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ లో డిప్యూటీ కలక్టర్లతో ప్రాజెక్టు పునరావాసకాలనీల నిర్మాణాలకు చేపట్టవల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ కాపర్ డామ్‌లెవిల్ 41.25 వేసారని ఇరిగేషన్ అధికారులు తెలిపారని, ఆయా గ్రామాల్లో 6500 ఇళ్లు ఉన్నాయని వాటికి ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టు పునరావాసకాలనీల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఈ పనులకు గెయిల్, ఓఎన్‌జిసి రిలయన్స్, తదితర ప్రాంతాల్లో పనిచేయుచున్న డిప్యూటీ కలక్టర్లను కలక్టరు నియమించి త్వరితగతిన పనులు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే కాలనీల్లోకి గిరిజనులను తరలించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ భవనాలైన అంగన్ వాడీ, పాఠశాలలు, తదితరు వాటికి రోడ్లు, డ్రయినేజ్, ఎలక్ట్రిసిటీ, తదితర ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. కాలనీల్లో ఎవరికి కేటాయించిన ఇళ్లు ఎక్కడ ఉందో నిర్మాణదశలో ఉండగానే లబ్దిదారుల పేరు, నెంబరు వేసి వారికి చూపించాలని కలక్టరు సూచించారు. కొత్తపునరావాసకాలనీలు పూర్తయిన వెంటనే పాతవి పడగొట్టాలని గిరిజనులను తక్షణం కాలనీలకు తరలించే చర్యలు డిప్యూటీ కలక్టర్లు చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు జరుగుతున్న కాలనీలు గ్రీన్ చానెల్ లో పెట్టాలని, అదే విధంగా 17 కాలనీలకు చెల్లింపుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జెసి లక్ష్మీశ, జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, డిప్యూటీ కలక్టర్లు మురళి , జవహర్ లాల్ నెహ్రూ, ముక్కంటి, బి.విద్యాసాగర్, సుధారాణి, దేవీ జ్ఞానాంబ, సుదేవకుమారి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)